ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 06.05.2025 సమయం:1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని, ఆర్.టి.సి ఉద్యోగులు సమ్మెను విరమించుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.
2. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేదని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఖండించారు.
3. రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగ్గా వున్నందునే ప్రపంచ స్థాయి పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
4. హైదరాబాద్ లో ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మిస్ వరల్డ్ పోటీలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. దేశ విదేశాల నుంచి పోటీదారులు ఇప్పటికే హైదరాబాద్ చేరుకుంటున్నారు.

PONNAM ON RTC STRIKE

ప్రజాశ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసి ఉద్యోగులు సమ్మె ఆలోచన విరమించుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆర్టీసీ ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం నాయకులు ఈరోజు మంత్రిని కలిసి ఆర్టీసీ సమస్యలను వివరించారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..... సమ్మె ఆలోచన విరమించుకోవాలని మంత్రి యూనియన్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ సమస్యలను ముఖ్యమంత్రి రేవంతరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి వారికి తెలిపారు. ఆర్టీసీ సమస్యలపై ఏ సంఘం అయినా తనతో చర్చించవచ్చని మంత్రి అన్నారు. కాగా...... ఆర్టీసీ ఉద్యోగులకు యాజమాన్యం ఈరోజు మరోసారి బహిరంగ లేఖ రాసింది. సమ్మె ఆలోచన విరమించుకోవాలని కోరారు. సమ్మె పేరుతో లక్షలాదిమంది ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేయొద్దని ఆ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం కట్టుబడి ఉందని చెప్పారు.

DESK

బండి సంజయ్ – స్టేట్ గవర్నమెంట్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగలేదని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఖండించారు. ఈరోజు ఆయన రాజన్న సిరిసిల్ల - ఎల్లారెడ్డి పేటలో విలేకర్లతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయలేనని ముఖ్యమంత్రి చెప్పడాన్ని తప్పు పట్టారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై మంత్రులు, కాంగ్రెస్ శాసనసభ్యులలో భయం పట్టుకుందని బండి సంజయ్ అన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీని వదిలేసి, చేతులెత్తేసిన కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, రేపటి నుంచి వారిని ప్రశ్నిస్తామని బండి సంజయ్ చెప్పారు.

(బండి సంజయ్ సౌండ్ బైట్)

పిటిసి రాజన్న సిరిసిల్ల

MOCK DRILL

పౌర రక్షణ సంసిద్ధతను సమీక్షించడానికి రేపు మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలను కోరింది. వైమానిక దాడి హెచ్చరిక సైరన్‌లను అమలు చేయడం, శత్రు దాడి జరిగినప్పుడు తమను తాము రక్షించుకోవడానికి పౌర రక్షణ అంశాలపై పౌరులు, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం వంటివి ఈ చర్యలలో ఉన్నాయని మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. క్రాష్ బ్లాక్ అవుట్ చర్యలను అందించడం, కీలకమైన తరలింపు ప్రణాళిక, రిహార్సల్ నవీకరణ కూడా ఈ చర్యలలో ఉన్నాయని హోం శాఖ వర్గాలు తెలిపాయి.

NSD

JGL SEETHAKKA

తెలంగాణా అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకెళ్తోందని - రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఆమె నిన్న జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి మండలం కీచులాటపల్లిలో 20 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి -
సన్నరకం వరి ధాన్యాన్ని ప్రోత్సహించేందుకు 500 రూపాయల బోనస్ రైతులకు ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు.

పీటీసీ జగిత్యాల

నక్సల్స్ సరెండర్

ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 14 మంది మావోయిస్టులు ఈరోజు జిల్లా ఎస్.పి రోహిత్ రాజ్ ఎదుట లొంగిపోయారు. వీరిలో 11 మంది పురుషులు, ముగ్గురు మహిళలు వున్నారు. తక్షణ సహాయం కింద వీరికి ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చెక్కును ఎస్.పి అందజేశారు.

పిటిసి భద్రాద్రి కొత్తగూడెం

అంగన్ వాడీ

రాష్ట్ర ప్రభుత్వం 3 వేల 989 మంది అంగన్వాడి హెల్పర్లను - అంగన్వాడి టీచర్లుగా పరిగణిస్తూ, ఉత్తర్వులు జారీ చేసింది. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో, అంగన్వాడి టీచర్ల మాదిరిగానే అంగన్వాడీ హెల్పర్లకూ గౌరవ వేతనం లభిస్తుంది. ఈ ఉత్తర్వులు ఈ నెల నుంచి అమల్లోకి వస్తాయి.

MSL

BREAK

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

REVANTH REDDY ON POLICE

రాష్ట్రంలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉన్నందునే ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఏ దేశంలో, రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగుంటాయో ఆ ప్రాంతాలు అభివృద్ధి పథంవైపు నడుస్తాయని, తెలంగాణ ప్రశాంతంగా ఉండటానికి పోలీసు శాఖ కారణమని గర్వంగా చెబుతున్నానని రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో నిన్న జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... సరిహద్దుల్లో దేశ భద్రతను సైనికులు ఏ విధంగా కాపాడుతున్నారో, రాష్ట్రంలో అంతర్గత శాంతి భద్రతలను 90 వేల మంది పోలీసు సిబ్బంది 4 కోట్ల తెలంగాణ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్నారని ప్రశంసించారు. పోలీసు శాఖ సిబ్బంది పిల్లల భవిష్యత్తు కోసమే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభించామని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు.

DESK

TUMMALA ON MANGOS

వేసవి కాలంలో వచ్చే  మామిడికాయలు పండేందుకు హానికర రసాయనం కార్బైడ్ వాడితే కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ  మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా పండ్ల మార్కెట్లలో తనిఖీలు చేపట్టాలని మంత్రి అధికారులకు  సూచించారు. ఆయన నిన్న రాష్ట్రంలో  మామిడి మార్కెట్లపై మార్కెటింగ్ డైరెక్టర్ సురేంద్రమోహన్ ఇతర అధికారులతో  సమీక్ష నిర్వహించారు. మంత్రి ఆదేశాలతో సంబంధిత అధికారులు నిన్న  హైదరాబాద్‌లోని జాంబాగ్, బాట సింగారం పండ్ల మార్కెట్లలో తనిఖీలు చేపట్టి ..... పలుచోట్ల  పండ్లను నాణ్యత పరీక్షల కోసం ప్రయోగశాలలకు పంపారు.

DESK

MISS WORLD

హైదరాబాద్ లో ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మిస్ వరల్డ్ పోటీలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. దేశ విదేశాల నుంచి వచ్చే పోటీదారులకు శంషాబాద్ విమానాశ్రయంలో ఆహ్వానం పలికేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అంతర్జాతీయ ప్రతినిధులకు తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం విమానాశ్రయంలో ప్రత్యేక లాంజీలు, హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశారు. మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా పోటీదారులు రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక కట్టడాలను, చేనేతకు పేరొందిన పోచంపల్లి గ్రామాన్ని, కొయ్యబొమ్మలకు పేరొందిన నిర్మల్ పట్టణాన్ని పోటీదారులు సందర్శిస్తారు.

MSL

వాతావరణం

రాగల ఐదు రోజుల్లో రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు

ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ లు ప్రకటించింది. వాన కురిసే సమయంలో గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు కూడా వీస్తాయని పేర్కొంది.

డెస్క్

CS ON DRINKING WATER

రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా తాగునీటి సమస్యపై ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి, పరిష్కరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అధికారులను ఆదేశించారు. ఆయన నిన్న మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజినీర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శుద్ధి చేసిన తాగునీటిని అందించాలని సూచించారు. జలాశయాల్లో నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ నీటి కొరత లేకుండా చూడాలని..... రోజువారీ నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలు, అటవీ ప్రాంతాలు, గిరిజన ....ఆదివాసీ గూడేలు, లంబాడీ తండాలు అధికంగా ఉండే ఆదిలాబాద్, ఖమ్మం, కుమ్రంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి తదితర జిల్లాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అధికారులకు సూచించారు.

DESK

INFORMATION COMMISSIONER

రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా జి.చంద్రశేఖర్‌రెడ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చంద్రశేఖర్‌రెడ్డి ఈ పదవిలో మూడేళ్లపాటు పనిచేస్తారు. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌కు చెందిన ఆయన ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్యకార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్‌గా అదనపు బాధ్యతల్లోనూ ఉన్నారు.

DESK

ఆకాశవాణి ప్రాంతీయవార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.